# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## మళ్లీ పట్వారీల చుట్టూ చక్కర్లు కొట్టాలి



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మొదట ధరణిని తీసేస్తుంది. అప్పుడు మళ్లీ మన భూములు అన్యాక్రాంతానికి గురవుతాయి. అప్పుడు మళ్లీ పటేండ్ల చుట్టూ చక్కర్లు కొట్టాలి. భూమాత పోర్టల్‌ను ప్రవేశపెట్టి పాత పట్వారీ వ్యవస్థకు ప్రాణం పోస్తామనడం చాలా బాధాకరం. ఇది గుర్తించి రైతులు చక్కని అభివృద్ధి చేసిన ధరణి పోర్టల్‌ను కాపాడుకోవాలి. ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలంటే కాంగ్రెస్ కుట్రను తిప్పికొట్టాలి. రైతుల కష్టాలు ఎరిగిన నేత సీఎం కేసీఆర్. ఎంతో మంచి ఆలోచనతో ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారు.

**- జగత్‌రెడ్డి, రైతు, బుస్సాపూర్ గ్రామం, మెండోరా మండలం**

## ధరణి తీసేస్తే రాబంధుల రాజ్యమే

సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన ధరణితో భూములు తమ పాస్‌బుక్‌లోకి గజాలతో సహా ఒక్క ఇంచ్ కూడా పోకుండా మా కళ్ల ముందున్నది. ధరణిని తీసేస్తే కాంగ్రెసోళ్లు రాబంధుల్లా భూములను కబ్జా చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణి తీసేస్తే రైతులకు నిత్యం కష్టాలు తప్పవు. దుర్మార్గమైన ఆలోచనతో రైతులకు కల్లబొల్లి మాటలు చెబుతూ అధికారంలోకి రావడానికి చూస్తున్న కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి.

**- అనిశెట్టి శేఖర్, రైతు, మెండోరా**





## ధరణిని తీసేయాల్సిన అవసరం ఏమొచ్చింది?

మెండోరా, నవంబర్ 27: ధరణిని తీసేస్తామనడం ఎందుకో అర్థం కావడం లేదు. రైతులను పట్టి పీడిస్తున్న దళారీ, లంచగొండి వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించిన ధరణిని అభినందించాల్సింది పోయి తీసేస్తామనడం సరికాదు. నెలలు పట్టే రిజిస్ట్రేషన్లు గంటలో జరిగిపోతున్నాయి. గంటలో పట్టా చేతికి వస్తున్నది. ధరణిని రైతులు కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది.

**- అయిలి రాజేందర్, రైతు, దూద్‌గాం, మెండోరా మండలం**

## ధరణితో ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఏర్పడింది

మెండోరా, నవంబర్ 27: ధరణి రావడంతో రైతులకు గతంలో ఉన్న సమస్యలు తొలగిపోయాయి. ఇంతకుముందు వేరే పార్టీ నాయకులు వారు చెప్పిన వారి పేరు మీదనే భూములు రిజిస్ట్రేషన్ అవుతుండే. తెలంగాణ రాక ముందు పట్వారీ వ్యవస్థతో మేము చాలా ఇబ్బంది పడ్డాం. రైతులకు ఉపయోగకరంగా ఉన్న ధరణిని తీసేసి భూమాత పోర్టల్‌ను ప్రవేశపెడుతామంటున్న కాంగ్రెసోళ్ల మాటలు విడ్డూరంగా ఉన్నాయి. ధరణితో ఎంత ప్రయత్నించినా ప్రభుత్వ భూములు కబ్జాకు గురికావు. రైతుల భూమిని ధరణితో ఎక్కడికి వెళ్లినా ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు.

**- ఎటెట్టి గంగారెడ్డి, కొడిచర్ల, మెండోరా మండలం**

## ధరణి చారిత్రాత్మక సంస్కరణ



కమ్మర్‌పల్లి, నవంబర్ 27: ధరణి అనేది ఒక చారిత్రాత్మక సంస్కరణ. వ్యవసాయ భూముల హక్కులు, పేరు మార్పు తదితర ఎన్నో పనులు లంచాలు, పైరవీలు లేకుండా జరిగేవి కావు. నెలలు, ఏడాదులు పట్టిన సందర్భాలు అనేకం. అలాంటి దురవస్థల నుంచి భూముల హక్కుదారులను కాపాడడానికి తెచ్చిన తొలి సంస్కరణ ధరణి. అలాంటి ధరణిని తీసేస్తే మళ్లీ దళారులు, లంచాల బెడద పునరావృతమవుతుంది.

**-కూన అఖిలేందర్, కమ్మర్‌పల్లి**

## ధరణితోనే భూములు భద్రం

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్‌తో రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. అసొంటి ధరణి పోర్టల్‌ను చేతగాని కాంగ్రెస్ నేతలు తీసేస్తామనడం చూస్తే దళారీ వ్యవస్థతో రాజ్యమేలుదామనుకుంటున్నారు. కాంగ్రెస్ వస్తే రైతుల భూములకు ఎటువంటి భద్రత ఉండదు. ప్రశాంతంగా వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను ఇచ్చేందుకు ధరణి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. అరగంటలోనే భూములు కొన్నా, అమ్మినా రిజిస్ట్రేషన్లు చేసుకునేలా ఒక చక్కని వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇంత సౌలత్ ఉన్న ధరణిని పోగొట్టుకునే ఆలోచన రైతుల్లో లేదు. ఇంతకు ముందు మండలాలు దాటి జిల్లా, తాలుకాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడున్న చోటనే భూమి రిజిస్ట్రేషన్ అవుతున్నది.

**- సురేశ్, రైతు, బుస్సాపూర్, మెండోరా మండలం**

# దగాకోరు కాంగ్రెస్

- రైతులను ముంచేలా కుట్రలు
- అధికారంలోకి రాకముందే అన్నదాతల నోట్లో మన్ను పోస్తున్న వైనం
- రైతుబంధు నిలిచిపోయేలా హస్తం పన్నాగం
- కాంగ్రెసోళ్లకు ఓటేస్తే.. మనగోతి మనమే తవ్వుకున్నట్లేనని రైతుల ఆవేదన
- రైతు సంక్షేమ సర్కారు.. కేసీఆరే..
- రిస్క్ తీసుకోం.. కారునే గెలిపిస్తామని స్పష్టీకరణ

ధరణి

## కాంగ్రెస్ దగా చేస్తది..



ఏర్గట్ల, నవంబర్ 27: అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామని కాంగ్రెసోళ్లు అంటున్నరు. మంచిగున్న వ్యవస్థను తీసేసి, దళారీలను తీసుకొచ్చి రైతులను దగా చేయాలని చూస్తున్నది. ధరణి పోతే మళ్లీ వీఆర్వోల చేతికి రైతుల పగ్గం అందుతుంది. ఇగ ఎవుసం ఇడిసిపెట్టి భూమి కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తది. ఎక్కడికి పోయినా లంచాలు అడిగే పరిస్థితి వస్తుంది. రైతులు పొరపాటున కూడా కాంగ్రెస్ పార్టీకీ మద్దతు ఇవ్వొద్దు. కేసీఆర్ తెచ్చిన ధరణితోనే రైతులు వారి భూములతో సంతోషంగా ఉంటున్నారు.

**- అడ్వాల గంగారెడ్డి పటేల్, రైతు, తొర్తి, ఏర్గట్ల మండలం.**

## ధరణి పోతే భూములకు దరిద్రమే..



ఏర్గట్ల, నవంబర్ 27: ధరణిని తొలగిస్తామంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన భూములకు కష్టాలు తెచ్చుకున్నట్లే. ధరణి రాక మునుపు రైతులు పనివదిలి ఎమ్మార్వో ఆఫీసు ముంగట కుసుంటుండె. సీఎం కేసీఆర్ ధరణి తీసుకువచ్చి మంచి పనిచేసిండ్రు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ధరణిని తీసివేస్తమని అంటున్నడు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ధరణిపోయి మన భూములకు దరిద్రం సుట్టుకుంటది. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతులు తమ భూములకు కోరి కష్టాలు తెచ్చుకున్నట్లే.

**-కుశ లింబాద్రి పటేల్, రైతు, ఏర్గట్ల.**

